## పరిచయం

# 13 ప్రాముఖ్య లేఖన భాగములు

బైబిలు గ్రంథం ఎంత పెద్దది, విస్తారమైనదంటే, ఒక్కోసారి చదువరులు ఇందులోని సారాంశాన్ని ఏ విధంగా క్లుప్తీకరించాలని గందరగోళపడుతుంటారు. మనం ఆదికాండములో చదివే లేఖనమునకు, ఎఫెసీ గ్రంథములోని లేఖనమునకు ఏదయినా సంబంధం ఉంటుందా? ఒకవేళ ఉంటే, అదెలాంటి సంబంధం? ఇందులోని సందేశమును గ్రహించాలంటే, మొత్తం గ్రంథాన్ని ఆదినుంచి అంతంవరకు చదువవలసిందే? కానీ దీన్ని పూర్తి చేయకముందే కొంతమంది విడిచిపెట్టేస్తుంటారు.

ఇక్కడ మరో విధానాన్ని చూస్తున్నాం. పరిశుద్ధ గ్రంథాన్ని స్థూలంగా అర్థం చేసుకోవడానికోసం ఇందులోని ప్రధానాంశములను, ముఖ్య విషయాలను గ్రహించడానికి, ఇందులోని పాఠములు మనకు సహాయం చేస్తాయి. అయితే ఈ పాఠములు అధ్యయనం పరిశుద్ధ గ్రంథం అధ్యయాన్ని భర్తీచేయగలదా అంటే కానే కాదు. ఇలా చేయడం వలన దేవుని వాక్యంలోని శక్తి సంపదలను మనం దోచుకున్నట్లే. ఇందులోని స్థూల సందేశం దేని గురించి, ఎందు నిమిత్తం, ఏమిటి అన్న విషయాన్ని తెలుసుకోవాలంటే, దీన్ని సంపూర్తిగా చదవాలి.

ఎందుకని ఈ పదమూడు వాక్యభాగములే ఎన్నుకోబడ్డాయి? ఈ అధ్యయన నిమిత్తం ఎంపికచేయబడిన ప్రతి లేఖన భాగం ఈ రెండింటిలో ఏదో ఒక దానికి సంబంధించినది: (1) ఇశ్రాయేలు దేశ చరిత్ర లేదా ఆది సంఘ చరిత్రలో ఒక ప్రత్యేక సందర్భం లేదా సంఘటనను ఇది వివరిస్తుంది (ఉదాహరణకు సృష్టి, అరణ్య యాత్ర, సిలువ శ్రమలు వంటివి). (2) పరిశుద్ధ గ్రంథమును స్థూలంగా అర్థంచేసుకొనుటలో కష్టతరమైన ఒక భావన లేదా అంశమును ఇది వివరిస్తుంది (ఉదాహరణకు క్రొత్త నిబంధన, మెస్సీయ, కృప ద్వారా రక్షణ వంటివి). ఒక్కో లేఖన భాగం ఈ రెంటిండిని వివరిస్తుంది.

పరిశుద్ధ గ్రంథం ఈ చివరి నుండి ఆ చివరి వరకూ ఉన్న ముఖ్య సంఘటనల సందేశాన్ని ఈ పదమూడు లేఖన భాగాలు స్థూలంగా స్పష్టం చేస్తున్నాయి. దీని ప్రారంభించుటకు ముందు కొన్ని విషయాలను స్పష్టం చేయాలనుకుంటున్నాను. అందులో ఒకటి, పరిశుద్ధ గ్రంథం దైవావేశిత వాక్కు, దీని అభివృద్ధి, సమకూర్పు, సంఘం కొరకు దీన్ని ఆత్మీయంగా సిద్ధపర్చడంలోనూ, మనలను నిర్మించిన దేవునితో మనలను అనుసంధానం చేసే క్రమంలో మన జ్ఞానమునకు కష్టతరమైన సత్యములను ఇది తెలియజేస్తూ, దేవుని ప్రణాళిక ప్రకారం కూర్పుచేయబడింది. రెండవ సంగతి ఏమంటే, పరిశుద్ధ గ్రంథం ఒకే సందేశాన్నిస్తుంది. చరిత్ర ప్రకారంగా ఇందులో ఎన్ని మలుపులు ఉన్నాగాని, తన కార్యములను జరిగించు దేవునికి, తన్ను ప్రేమించువారి నిమిత్తం మేలుచేయు దేవునిని ఈ సందేశం మనకు తెలియజేస్తుంది.

నేను ఎంపిక చేసిన వాక్య భాగములు ఇవే:

ఆదికాండము 1-3: “దేవుడు, మానవాళి, మరియు పాపము”

ఆదికాండము 12 మరియు 15: “అబ్రాహాము – రక్షణ ఆరంభము”

నిర్గమకాండము 3 మరియు 14: “దేవుడు ఒక జనాంగమును విడిపించుట”
నిర్గమకాండము 20: “నిబంధన మరియు ఆజ్ఞ”
2 సమూయేలు 7: “దావీదు కుమారుడు/దేవుని కుమారుడు”
యెషయా 53: “శ్రమనొందుతున్న సేవకుడు”
యిర్మియా 31: “ఒక నూతన నిబంధన”
మత్తయి 1: “దావీదు కుమారుడు/అబ్రాహాము కుమారుడు”
యోహాను 1:1-18: “వాక్యము శరీరధారియాయెను”
యోహాను 19 మరియు 20: “సిలువ వేయబడి, లేపబడెను”
అపొస్తలుల కార్యములు 2: “పెంతెకొస్తు మరియు తరువాత విషయాలు”
ఎఫెసీయులకు 2:1-10: “కృప చేత రక్షించబడడం”
ప్రకటన 21 మరియు 22: “అంతిమ భవిష్యత్తు”

దేవుని ప్రేమను గురించిన అద్భుతమైన గాథను మీరు చదువుచుండగా ఈ పాఠములు మీకు చక్కగా సహకరించాలన్నది నా ప్రార్థన. దేవుని గురించి, అలాగే మన కొరకు ఆయన అందించిన రక్షణను గురించి తెలుసుకోవడం ఎంతో గొప్పది.